# ప్రజాజ్యోతి
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


## కలెక్టర్‌ను సన్మానించిన జిల్లా జడ్జి

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) జిల్లా అడ్మినిస్ట్రేషన్ , నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 202 4 కు గాను ఢిల్లీ లో భారత ప్ర ధాన మంత్రి నరేంద్ర మోది చే తుల మీదుగా అవార్డు అందు కున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి, సెష న్స్ జడ్జి కె.ప్రభాకర రావ్, అద నపు జిల్లా సెషన్స్ జడ్జి పి. శి వరాం ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బొకె అం దించి శాలువాతో సన్మా నిం చారు.



# ప్రజల రక్షణ భద్రతకై
# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు



**కేఆర్కే కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**
**సరైన ధ్రువపత్రాలు లభించని 107 ద్విచక్ర వాహనాలు, ఆరు ఆటోలు, ఒక మిని ట్రాలీ తా త్కాలికంగా స్వాధీనం**
**31 మంది అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు**
**మాదకద్రవ్యాల కై 5 గృహాలలో పోలీసు డాగ్ స్క్వాడ్ తనిఖీ లు**
**4 బెల్టు షాపులలో,146 మ ద్యం క్వార్టర్ బాటిల్స్ స్వాధీ నం**
**ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు నిర్వహించకూడదు**
**చట్ట విరుద్ధమైన పనులు నిర్వ హించకూడదని హెచ్చరిక**
**ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మంది గుర్తింపు**
**కార్యక్రమంలో పాల్గొన్న 250 మంది పోలీసు సిబ్బంది,అధి కారులు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** ప్రజల రక్షణ, సురక్షితం లో భాగంగా శనివారం సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని స్థా నిక కేఆర్కే కాలనీలో కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం ని ర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ పాల్గొని ప్రజలకు పలు సూ చనలు చేశారు. ఎలాంటి సం ద ర్భంలోనూ అసాంఘిక

..మిగతా 2లో

## సైబర్ క్రైమ్ బాధితులు గోల్డెన్ హవర్‌లో
## ఫిర్యాదు చేయాలి

**సైబర్ క్రైమ్ అరికట్టడానికి అప్రమత్తతే ప్రధాన అస్త్రం**
**వారం రోజులలో ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన 13 ఫిర్యా దులు**
**ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రా డ్, సోషల్ మీడియా ఫ్రాడ్, డి జిటల్ అరెస్ట్, ఇలాంటి పద్ధతు లను వినియోగిస్తున్న సైబర్ నే రగాళ్లు**
**ఆన్లైన్ మనీ గేమింగ్, బెట్టింగ్ చేయడం చట్ట విరుద్ధం, వృతి రేకం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



## హరిత హోటల్ పనులను
## త్వరితగతిన పూర్తి చేయాలి
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేరడిగొండ మం డలం కుంటాల జల పాతం వ ద్ద నిర్మిస్తున్న హరిత హోటల్ పన్నులను త్వరగా తిను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.కుంటాలలో నిర్మిస్తున్న హరిత హోటల్ ని ర్మాణ పనుల తీరు ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల తీరును సం బంధిత అధికారు లను అడిగి తెలుసుకున్నారు. రిషష్షన్ హా ల్, కాటేజ్, స్విమ్మింగ్ పూల్, ఇంటర్నల్ సీసీ రోడ్స్ నిర్మాణ పనుల పై ఈఈ ని అడిగి తెలు సుకొని పనులు త్వరగా పూర్తి చేయా లని ఆదేశించారు.

# ప్రజల రక్షణ భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి...





కా ర్యకలాపాలకు పాల్పడ రాద ని, రాత్రి సమయాలలో అనవ సరంగా తిరగరాదని, ఈవ్ టీ జింగ్, మహిళలను వేధించడం లాంటివి చేయకూడదని, గం జాయి మత్తు పదార్థాలకు దూ రంగా ఉండాలని, ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించా లని సూచించారు. బయటి రా ష్ట్రాల నుండి బయట దేశాల నుండి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇళ్లను అద్దెకు ఇ వ్వాలని, వారు ఎలాంటి నేరా లకు పాల్పడిన యజమానుల పై కూడా కేసులు నమోదు అ యి తాయని గుర్తుంచు కోవాల ని సూచించారు. దాదాపు 250 మంది పోలీసు అధికారులు, సి బ్బంది పాల్గొని కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమం లో దాదాపు సరైన ధ్రువపత్రా లు లభించని 107 ద్విచక్ర వా హనాలు, ఆరు ఆటోలు, ఒక మినీ ట్రాలీని తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిం దని తెలిపారు. 31 అనుమాన స్పద వ్యక్తులను గుర్తించడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాల కై డాగ్ స్క్వాడ్ తో ప్ర త్యేకంగా ఐదు గృహాలను తని ఖీ చేశారు. ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలు నిర్వహించ కుండా ఉండాలని సూచించా రు. తనిఖీలలో భాగంగా నాలు గు మద్యం బెల్టు షాపులను గు ర్తించి కేసులు నమోదు చేయ డం జరిగిందని, వీరి వద్దనుండి దాదాపు 146 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకో వడం జరిగిందని తెలిపారు. ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా 20 మందిని గుర్తించారు. చట్ట విరుద్ధంగా ఎలాంటి పనులు నిర్వహించకూడదని సూచిం చారు. నంబర్ ప్లేట్ ట్యాంప రింగ్, మోడిఫైడ్ సైలెన్సర్లను బిగించిన వాహనాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 20 పోలీ స్ స్టేషన్ కి తరలించడం జరి గిందని తెలిపారు. గంజాయి అమ్ముతున్నారని అనుమానం తో ఐదు గృహాలలో ప్రత్యేక త నిఖీలు చేపట్టడం జరిగిందని వారికి గంజాయి కిట్ల ద్వారా గంజాయి సేవించారని పరిశీల న జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిదర్, బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, డి సాయి నాథ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎం చంద్రశేఖర్, డి వెంకటి, ఎస్సై లు, ఏఎస్ఐలు, స్పెషల్ పార్టీ, రిజర్వ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎస్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారున్ని సన్మా నించిన ఆదిలాబాద్ ఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కు సంబంధించిన హెడ్ కానిస్టేబు ల్ జె గోవిందరావు కుమారుడు జె సాయి చైతన్య ఇటీవలే వి డుదలైన యూపీఎస్సీ లో అఖి ల భారత స్థాయిలో 68వ ర్యాంకు సాధించి జిల్లా కీర్తిని పోలీసు కీర్తిని శిఖర స్థాయికి చేర్చారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎ స్ అభివర్ణించారు. తదుపరి హెడ్ కానిస్టేబుల్ జె గోవింద రావు అతని కుమారుడు ఐఏ ఎస్ సాధించిన జే కృష్ణ చైత న్యను జిల్లా ఎస్పీ కార్యాల యం లో శాలువాతో సత్కరిం చి పుష్ప గుచ్చం అందజేసి అభినందించారు.

## సైబర్ క్రైమ్ బాధితులు గోల్డెన్ హవర్‌లో ఫిర్యాదు చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** ప్రస్తుత ఆధునిక సమాజంలో సైబర్ నేరగాల్లు ప్రజలను మో సగిస్తున్న సందర్భంలో ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ ప్రజలను అప్రమ త్తంగా ఉండాలని తెలియజేశా రు. ఈ సందర్భంగా జిల్లా పోలీ సు ముఖ్య కార్యాలయంనుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ నేరగల పట్ల అప్రమత్తం గా ఉంటూ, సైబర్ నేరం జరిగి న వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ ను సంప్రదించాలని సూచించా రు. మోసపోయిన బాధితులు గోల్డెన్ హవర్ లో, అనగా వెం టనే గుర్తించి ఫిర్యాదు చేస్తే సై బర్ క్రైమ్ బారిన పడిన వారికి న్యాయం చేకూర్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలి య జేశారు. సైబర్ నేరగాళ్లు ప్ర స్తుతం సమాజంలో వాట్సఅప్ నందు వీడియో కాల్ చేస్తూ డి జిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేస్తున్నారని, గుర్తింపు లేనటు వంటి వెబ్సైట్లో వెతకడం వల్ల, ఓపెన్ చేయడం వల్ల, ఏపీకే ఫై ల్స్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల ఫోను హ్యాక్ అయ్యి, సోషల్ మీడియా లో అశ్లీల ఫోటోలతో పోస్టులు చేస్తామంటూ బెదిరిం పులకు పాల్పడడం జరుగు తుందని, బెట్టింగ్ యాప్స్ వల్ల యువత బెట్టింగ్ లకు పాల్ప డుతూ కష్టార్జితమైన సొమ్ము ను కోల్పోవడం జరుగుతుంద ని దాని వల్ల అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. ముఖ్యం గా బెట్టింగ్ యాప్స్ లలో బెట్టిం గ్ యజమాని, నిర్వాహకుడు మాత్రమే చివరకు ధనవంతు డు అవుతారనే విషయాన్ని గ్ర హించాలని,యువతకు సూ చించారు. తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపా దించాలనే అత్యాశతో ఫేక్ యాప్స్ ల లో ఇన్వెస్ట్మెంట్లలో డబ్బులు జమ చేసి మోసపో తున్నారని గ్రహించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా లో ఇ ప్పటివరకు వారం రోజుల వ్య వధిలో 13 ఫిర్యాదులు నమో దు అయ్యాయని తెలిపారు. ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ విభా గం ప్రత్యేకంగా సైబర్ బాధితు లకు త్వరితగతిన న్యాయం చే కూర్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

### అదిలాబాద్ జిల్లా లో నమో దైన పలు కేసుల వివరాలు

1) ఆదిలాబాద్ జిల్లాలోని ఒక మహిళ సోషల్ మీడియా అ కౌంట్ ను సైబర్ క్రైమ్ నేర గా ళ్లు దుర్వినియోగం చేస్తూ తన పేరుతో అకౌంట్ ను క్రియేట్ చే స్తూ సమాజంలో మహిళ పేరు ని కించ పరుస్తున్నారని ఫిర్యా దు చేయడం జరిగింది.

2) బాధితునికి ఫోన్ ద్వారా క్రెడిట్ కార్డును తీసుకొని ఆ కార్డు వివరాల ద్వారా ఆన్లైన్లో 27 వేల రూపాయల ఫ్రాడ్ ను చేయడం జరిగిందని, ఈ యొ క్క ట్రాన్సాక్షన్ వివరాలు బాధి తునికి సంబంధం లేకుండా జరి గాయని ఫిర్యాదు.

3) జైనథ్ మండలంలోని ఒక గ్రామంలో పిల్లలు ఆడుకునే గేమ్స్ ద్వారా ఏపీకే ఫైల్ డౌన్ లోడ్ కావడం వల్ల బాధితుడి అకౌంట్ లో ఉన్న 21 వేల రూ పాయలు పోగొట్టుకోవడం జరి గింది.

4) ఇచ్చోడ మండలానికి సం బంధించిన యువకుడు ఆన్ లైన్ లో ఫర్టిలైజర్స్ కొరకు వెతి కి ఆన్ లైన్ లో ఒక ఫేక్ వెబ్సై ట్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని వా రి కోరిక మేరకు డబ్బులను పంపించడం జరిగింది. తదు పరి మోసపోయడని గ్రహించి సైబర్ క్రైమ్ ఆదిలాబాద్ ను సంప్రదించి ఫిర్యాదు చేశారు.



## ఖానాపూర్ బంద్ విజయవంతం

**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** పహల్గాంలో పర్యటకులపై దాడిని ఖండిస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో శనివారం బంద్ జరిగింది ఈ చర్యకు నిరసనగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ భారతీయ సాంప్రదాయాన్ని నిలబెట్టుతున్నారు హిందూ ఉత్సవ సమితి బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు ఖానాపూర్ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించి దేశం పట్ల గల అభిమానాన్ని చాటుకున్నారు బందు శాంతియుతంగా విజయవంతంగా జరిగింది



## చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి

### ఎల్లాపూర్ లో 2003, 2004

### 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం

**ఖానాపూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేని ఆ రోజుల్లోనే క్రమశిక్షణ తొ కూడిన చదువులు చదివామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాతల్లాపూర్ హైస్కూల్ 2003 -2004 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది 21 సంవత్సరాల తర్వాత పాత స్నేహితులు అందరం కలవడం చాలా సంతోషంగా ఉందని పాల్గొన్న విద్యార్థులు అన్నారు ఈ కార్యక్రమానికి కి అప్పటి ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి ,వెంకన్న , నాగన్న, పద్మ హాజరయ్యారు. ఈ ప్రోగ్రాం ఆర్గనైజ్ చేయడానికి జబర్దస్త్ కమెడియన్ బుల్లెట్ భాస్కర్ టీం లో పనిచేస్తున్న బుల్లెట్ జితేందర్ పాల్గొన్నారు ఇందులో పూర్వ విద్యార్థులు.శ్రీహరి, జనార్ధన్ , దయాకర్ ,నరేష్, లక్ష్మీనారాయణ, రవి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో విద్యార్థులు వాళ్ళ చిన్ననాటి జ్ఞాపకాలని విషయాలను గుర్తు చేసుకొన్నారు.




## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**సిర్పూర్(టి)ప్రజాజ్యోతీ ఏప్రిల్27** కొంరం భీమ్ జిల్లా లో గత రెండురోజులుగా రవాణాశాఖ అధికారులు కోరాడ జూలిపిస్తున్నారు. అధికారుల కన్ను కప్పి లారీలు అధిక లోడుతో రోడ్డుపైన గత కొంత కాలంగా తిరుగుతున్న ఎవ్వరూ పట్టించుకోలేదు జిల్లా లోని కొన్ని గ్రామాల ప్రజలు చాలా సార్లు అధికారులకు విన్నవించుకున్నారు గాని అధికారులలో అప్పుడు స్పందన కరువైంది. కాని గత రెండు రోజులుగా విరామ లేకుండా జిల్లా అధికారి డి.టి.ఓ రామచందర్ ఆదేశాలమేరకు ఆర్టిఓ మోహన్ శనివారం సిర్పూర్ (టి) నుండి మొదలుకొని చింతల మనేపల్లి వరకు వాహనాలు తనిఖీలు చేపట్టారు.అందులో ఒక టిప్పర్ లారీ సరైన పత్రాలు లేనందున కేసు నమోదు చేశారు.మిగితా వాహనాల పత్రాలను పర్మిట్ పత్రాలను వాహన పన్నుల పత్రాలను ,భీమా పత్రాలను, ఇతర లైసెన్సులు లోపాల్ని గుర్తించి సంబధిత వాహనదారుల పత్రాలను పరిశీలించారు.టిప్పర్ లారీల్లో ఓవర్ లోడుతో వాహనాలు నడిపినట్లయితే సరైన పత్రాలు లేకుంటే ఎంతటి వారికైన చర్యలు తప్పవని అన్నారు.

## పలు అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ ఐసిడిఎస్ పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి ఇందులో భాగంగా విద్యార్థులకు అసైన్మెంట్ కార్డులను పంపిణీ చేశారు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల పట్ల మెదలాల్సిన తీరును సూపర్వైజర్ శ్యామల వివరించారు అంగన్వాడి బడుల ద్వారా అలవాటు పడిన విద్యార్థులను ఒకటవ తరగతిలో చేర్పించాలని కోరారు పట్టణంలోని అంబెడ్కర్ నగర్ బర్కత్పుర కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు సరళ,వరలక్ష్మిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఇందులో అంగన్వాడి ఆయాలతో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు





## మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**నార్నూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నార్నూర్ మండల కేంద్రంలో మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝాడే. నాందేవ్ ఆధ్వర్యంలో మధ్యాన భోజన కార్మికులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాన భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం పదివేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది వెంటనే తొందరలో అమలు చేయాలి..వంట కార్మికులను తొలగించ కుండా జి.యో విడుదల చేయాలి. ప్రభుత్వమే వంట గ్యాస్ ను సరఫరా చెయ్యాలని ఈ కార్యక్రమంలో ఝాడే.తాయి , శివా బాయి , సక్రవంతి,శివబాయి,సులోచనబాయి, జైతుబాయి, గిర్జా బాయి, రాంబాయి, జన్నబాయి , భూంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభలో కీలక నిర్ణయాలు

### ఖానాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పోరుగడ్డ వరంగల్లో నేడు జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ సభలో పార్టీ కీలక నిర్ణయాలు తీసుకోనిందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ అన్నారు ముఖ్య నాయకుల సమావేశాల్లో పార్టీ ఆవిర్భావ కర్త అగ్ర నేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొనున్న సభలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ స్థాయి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు పార్టీ సమస్త గత దశ దిశ ఏర్పాటుకు సూచనలు చేయనున్నారని జాన్సన్ నాయక్ అన్నారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ నియోజకవర్గాల పార్టీ శ్రేణులు ఖానాపూర్ మెట్పల్లి మీదుగా కరీంనగర్ వరంగల్ చేరుకుంటారని ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండల కార్యకర్తలు సైతం ఖానాపూర్ మీదుగా వరంగల్ వెళ్లగా ఉట్నూర్ ఇంద్రవెల్లి తదితర మండల గ్రామాలతో పాటు జన్నారం వాసులు అక్కడనుండి అక్కడే నేరుగా వరంగల్ చేరుకుంటారని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల టార్గెట్ గా కృషి చేయాలని పిలుపునుఇస్తూ కాంగ్రెస్ బిజెపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వరంగల్ సభ తీర్మానిస్తుందని సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అసెంబ్లీ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ కోరారు



## సర్కారు బడిలో చదువు విద్యార్థుల భవిష్యత్తు మెరుగు

**కడెం, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** సర్కారు బడిలో చదువు విద్యార్థుల భవిష్యత్తు మెరుగు అని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కో రుతూ ఓ ప్రధానో పాధ్యాయు డు కడెం మండలంలోని ఎల గడప గ్రామంలో విస్తృత ప్రచా రం నిర్వహించారు. ఆయన చేసిన ప్రచారం ప్రజలను ఎం తో ఆకట్టుకుంది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల దు స్తులు, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గుడ్లు ఇస్తుందని, సర్కార్ బడికి త మ పిల్లలను పంపించాలని ప్రధానోపాధ్యాయులు కూ చన పల్లి శ్రీనివాస్ కోరారు. గ్రామస్థు ల ఉపాధిహామీ పని పూర్తయి న తర్వాత గ్రామ ప్రజలందరిని సమావేశ పరచి విద్యవల్ల కలి గే ప్రయోజనం గురించి చెప్పా రు. ఈ సందర్భంగా చదువు వల్ల కలిగే ప్రయోజనం గురించి పాటలు పాడుతూ వివరించా రు. ఈ కార్యక్రమంలో శేఖర్ సే టు, నాయకులు రహీం, సలీం, తురాబ్, ఒం టికారి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### ప్రభుత్వం ప్రారంభించిన పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణను రైతు వేదికలో ఏర్పాటు చేశారు

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26**

బజార్హత్నూర్ మండల కేంద్రంలో రైతు వేదిక లొ హైలెట్ ప్రాజెక్టు ఫిర్యాదుల పరిష్కార కేంద్రంలో భాగంగా. బజార్హత్నూర్ మండలంలోని గిరిజాయి గ్రామం లోని మేస్రం మీరాబాయి తండ్రి భీమ్రావు యొక్క పెండ్లి. గత సంవత్సరం జరిగినది. కానీవారికి అవగాహన లేక ఆన్లైన్ నందు నమోదు చేయలేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు ఉన్న లబ్ధి పొందలేని బాధితులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు కానీ ఈ ప్రజావాణి పై అవగాహన లేకపోవడంతో లబ్ధి పొందలేకపోతున్నారు. కావున బజార్హత్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం హైలెట్ ప్రజావాణి ఫిర్యాదులు చేయగా. ఇప్పటివరకు చెక్కు వస్తలేదు అని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు తాసిల్దార్ దరఖాస్తులు పరిశీలించి మండల గిర్దవ ర్ ఆన్లైన్ చేపించి. విచారణ చేసి ఆ యొక్క ఫైల్ ఫార్వర్డ్ చేయమని ఆదేశాలు ఇచ్చారు. గిర్దవార్ వెంటనే ఆ ఫైల్ ని మొత్తం పరిశీలించి ఫార్వర్డ్ చేశారు మరియు ఇతర దరఖాస్తులను కూడా పరిశీలించడం అయినది.




ఈ కార్యక్రమంలో. స్పెషల్ ఆఫీసర్ డి,మోహన్ . మండల్ తాసిల్దార్ కే శ్యాంసుందర్. ఎంపీడీవో. ఏవో. డిప్యూటీ తాసిల్దార్ హిరాలాల్. రామారాయి. ఆర్ ఐ నూర్ సింగ్. సీనియర్ అసిస్టెంట్ సాగర్ రెడ్డి మరియు ఇతర సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## గులాబీ సేనల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలిస్తున్నాయనీ అన్నారు పార్టీ నేతలు



**బాసర ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర నుండి హాలో బాసర - చలో వరంగల్ పేరిట రేపు జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్.పార్టీ మండల అధ్యక్షుడు.కోర్వ.శ్యాం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని గ్రామాల నుండి పార్టీ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు,పార్టీ అభిమానులు,కార్యకర్తలు, రైతులు రజతోత్సవ ఆహ్వాన పత్రికను అందించి, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## హాలో బాసర-చలో వరంగల్

### వరంగల్లో జరిగే రజతోత్సవ సభకు ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.కోర్వ.శ్యాం

రేపు జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్లో నిర్వహించనున్న రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లేందుకు బాసర మండల కేంద్రంలోని గులాబీ దండు సమాయత్తమవుతున్నది.పార్టీ శ్రేణులను సిద్ధం చేసేందుకు బీఆర్ఎస్ నిర్వహిస్తున్న విస్తృతస్థాయి సమావేశాలు

## తేనె తీయడానికి చెట్టు ఎక్కి కింద పడి యువకుడు మృతి



**కడెం,ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** తేనె తీయడానికని చెట్టు ఎక్కి జారి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఒకటి క డేం మండలంలో చోటు చేసు కుంది. నిర్మల్ జిల్లా కడెం మం డలం చిట్యాల్ గ్రామ శివారు లోని ఓ చెట్టుపై శనివారం తేనె తీయడానికి చెట్టు ఎక్కి చెట్టు పై నుండి జారీ కిందపడి ఓ యువకుడు మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. జగిత్యాల్ జిల్లా రా యికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన మల్లే ష్ (28) అనే యువకుడు తన స్నేహితులు ముగ్గురు వ్యక్తుల తో కలిసి శుక్రవారం రాత్రి చి ట్యాల గ్రామ శివారులో గల చె ట్టు మీద నుండి తేనె తీయడా నికి చెట్టు ఎక్కాడు. అయితే చెట్టు పై నుంచి ప్రమాదవశా త్తు జారి పడడంతో తీవ్ర గా యాలయ్యాయి. వెంటనే మల్లే శ్ ను అతనితోపాటు వచ్చిన ముగ్గురు వ్యక్తులు అడవిలో నుండి తీసుకువచ్చి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యా దు మేరకు ప్రమాదం పట్ల వి చారించి, కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



## ఐఏఎస్‌కు ఎంపికైన సాయి చైతన్యను శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి) ఇటీవల వెలువడిన యూపీ ఎ స్సీ ఫలితాలలో అఖిల భారత స్థాయిలో 68వ ర్యాంకు సాధిం చిన ఐఏఎస్ కు ఎంపికైన ఉ ట్నూర్ కు చెందిన గిరిజన యు వకుడు సాయి చైతన్య జాదవ్ ను శనివారం జిల్లా కలెక్టర్ రా జర్షి షా తన క్యాంప్ కార్యా ల యం లో ఘణంగా సన్మా నిం చారు. ఈ సందర్భం గా ఒక జ్ఞాపిక తోపాటు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు.



## కలెక్టర్‌ను సన్మానించిన పాత్రి కేయులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** ఇటీవలే గత ఏప్రిల్ 21 న సివి ల్ సర్వీసెస్ డే సందర్భంగా జి ల్లా అడ్మినిస్ట్రేషన్, నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 202 4 కు గాను ఢిల్లీ లో భారత ప్ర ధాన మంత్రి నరేంద్ర మోది చే తుల మీదుగా అవార్డు అందు కున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ఆదిలాబాద్ జి ల్లా పాత్రికేయులు ఘణంగా స న్మానించారు. ఆదివారం ఉద యం కలేక్టర్ క్యాంప్ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలేక్ట ర్ రాజర్షి షా కు పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలి పారు.అనంతరం శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఓ జ్ఞాపికను సైతం అం దజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌ ర సంబందాలు,సమాచార శా ఖ అధికారి (డిపిఆర్ఓ) బదా వత్ తిరుమల, ఇతర పలువు రు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సామ్, మామ్ పిల్లలను గుర్తించాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి డి ఆర్ ఆడేపు. భాస్కర్**

**వాంకిడిఏప్రిల్ 26,(ప్రజాజ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల యొక్క ఎత్తు మరియు బరువులు తీసి వారి ఆరోగ్య స్థితిని అంచనా వేసి ,సామ్, మామ్ పిల్లలను గుర్తించి నివేదికలు సమర్పించాలని అంగన్వాడీ టీచర్లకు శనివారం బంబారా గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డి ఆర్ .ఆడేపు.భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి , వారికి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్య స్థితిని మెరుగు పరిచి,ప్రతి రోజు ఆన్లైన్ లో పోషణ ట్రాకర్లో వివరాలను విధిగా నమోదు చేయాలని ,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు.పిల్లలలో 0-6 సంవత్సరాలు యొక్క ఎత్తు,బరువులు సరిగ్గా తీసి వారిలో పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ గోపాల క్రిష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు భారతి,కుమారి,లత, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ తౌఫీక్,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డో%శీ%గ్రి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పనిచేయకుండా ప్రభుత్వ నిధుల స్వాహా

**కనిపించని నాణ్యత ప్రమాణాలు నాసిరకం నకిలీ వ్యవస్థ**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి ఆయా శాఖలకు నిధులు మంజూరు చేయగా వాటిని సక్రమంగా పూర్తి చేయకుండా నాసిరకం నాణ్యత లోపంతో పనులు పూర్తి చేయగా మరికొన్ని పనులు చేయకుండానే నిధులు సుహా చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తిన వైనం అసలు జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని పనులకు సైతం బిల్లులు మంజూరుకు సహకరించిన అధికారులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు పనులు చేపట్టే వ్యక్తులు పనులకు సంబంధించిన పై వ్యక్తులకు అధికారులకు పర్సంటేజ్ లు అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లిస్తూ ఉన్నారన్న ఆరోపణలు ఓ పక్క మరోపక్క ఉన్నత అధికారుల డ్రైవర్ అవినీతికి పాల్పడుతూ అభివృద్ధిని అమాంతం మింగేస్తున్న జిల్లా ఉన్నత అధికారుల మౌనం వెనుక మతాలాభేమిటి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన అధికారులే అవినీతికి పాల్పడుతూ అభివృద్ధిని కుంటుపరుస్తున్న అధికారులపై చట్టపర చర్యలు చేపట్టి జిల్లా అభివృద్ధికి దోహద పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రస్తుత ప్రభుత్వం వెంటనే కొమరం భీం జిల్లాలో గల అవినీతిపరుల పై వెంటనే చర్యలు చేపడుతూ పలు గ్రామాల్లో అభివృద్ధి పని ల్లో పర్సెంటేజీలు పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు.

### ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే

# తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి)** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్య మని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ "భూ భారతి - ఆర్. ఓ. ఆర్" చట్టం పై అవగాహన సద స్సులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వ ర్యంలో మావల లోని రైతు వే దుకలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో "భూ భారతి - ఆర్. ఓ. ఆర్" చట్టం పై, పోర్టల్ పై అవగాహ న కల్పించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారె డ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపిడివో, అగ్రికల్చర్ ఏవో,ఇతర మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ కి సాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి రైతుల సమస్యలను, భూ భా రతిపై ఉన్న సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. శ్రీకాంత్ రెడ్డి వెంట పలువురు రైతులు, గ్రామ పెద్దలు, కాంగ్రె స్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి , రహీం ఖాన్ , నవీన్ రెడ్డి , నాగ రాజు ,భూపెల్లి శ్రీధర్ , ప్ర భాకర్ , స్వామి, కుదురుపాక సురేష్ , రాజేందర్ , గౌతం , అ శోక్ ,లస్మన్న , దినేష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ధరణి తో బాధపడ్డ రైతులకు న్యా యం చేయడమే లక్ష్యంగా ప్ర జాప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు చే యడం జరుగుతోందని అన్నా రు. భూములకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూ భారతి చ ట్టం, పోర్టల్ తెచ్చామని అన్నా రు. రైతులను మోసం చేయడా నికే గత బీఆర్ఎస్ సర్కార్ ధర ణి పోర్టల్ తెచ్చిందని, పేదలకు ఇచ్చిన భూములను సైతం ధర ణి పేరుతో





కొల్లగొట్టిందని ఆరో పించారు. ధరణి పేరుతో రైతు లను, సామాన్యులను కోర్టుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయా ల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిప్పిందని, 20 లక్షల ఎకరాల ను ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్ట డం వల్ల సామాన్య ప్రజలు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కున్నార ని అన్నారు. సాదా బైనామాల తో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపా రు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరా లు తప్పు పడినా గతంలో కా ర్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని, ఆ సమస్య లు ప్రస్తుత చట్టం ద్వారా పరి ష్కరిస్తామని తెలిపారు. ఒక్క రూపాయి చెల్లించకుండా రైతు లు నేరుగా ఎమ్మెల్యే, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. మే 1 నుంచి ప్రతి రెవె న్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తు లు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. భూభారతి కింద భూముల వివరాలను డిజిట లైజేషన్ చేస్తామని, దీంతో భవి ష్యత్లో రైతులకు భూ సమ స్యలు, వివాదాలు రావన్నారు. ఈ పోర్టల్ పై ప్రతి ఒక్కరు అవ గాహన పెంచుకోవాలని కోరారు.

## కంచి కామకోటి సర్వజ్ఞ 71వ పీఠం ఉత్తరాధికారిగా బాసర ఆలయ వేదపండితుడు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్26 (ప్రజాజ్యోతి )** దుడ్డు ఎస్విఎస్ఎస్ గణేష్ శర్మ ఋగ్వేద వేద పండితుడికి అరుదైన గౌరవం దక్కింది. దీనికి గాను బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అర్చక వైదిక బృందం గణేష్ శర్మకు శుభాశిస్సులు అందించారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నవరంకు చెందిన బ్రహ్మ శ్రీ దుడ్డు ధన్వంతరి దేవి దంపతులకు జన్మించిన దుడ్డు ఎస్విఎస్ఎస్ గణేష్ శర్మ ఋగ్వేద వేదపండితులు తన గురువుల వద్ద ఋగ్వేదాన్ని అభ్యసించి గత మూడు సంవత్సరాల క్రితం నిర్మల్ జిల్లా లోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఋగ్వేద పారాయణదారుగా విధులు నిర్వహిస్తు న్నారు. ఈ క్రమంలో ఈనెల 30 న అక్షయ తృతీయ రోజున కంచి కామకోటి సర్వజ్ఞ పీఠం 71వ పీఠాధిపతిగా ఆయన సన్యాసం స్వీకరించనున్నారు.ఈ శుభ శుభతరుణంలో ఆలయ వైదిక బృందం సంతోషం వ్యక్తం చేశారు.



## ఇసుక మాఫియా రాత్రిపూట అధికారుల కళ్ళు కప్పి యదేచ్ఛంగా అడుగుతున్న ఇసుక మాఫియా

**బాసర ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** బాసర రాత్రి పూట రెవిన్యూ, పోలీస్ అధికారుల కళ్ళు గప్పి రాత్రి 1 నుండి ఉదయం 6 గంటల వరకు యదేచ్ఛగా మహారాష్ట్ర లోని కందకుర్తి, నాయగం మీదుగా బాసర కు అక్రమంగా ఓవర్ లోడ్ తో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇతర జిల్లా నుండి తరలుతున్న ఇసుక. కళ్ళుండి కబోధి లాగా వ్యవహరిస్తున్న మీడియా.. ఆపితే మీడియా సభ్యులపై దాడులు.. లేకుంటే మాదే రాజ్యం అంటున్న ఇసుక మాఫియా... పట్టి పట్టనట్టు తూతూ మంత్రంగా పట్టుకుని రెవిన్యూ అధికారులకి అప్పగిస్తున్న వైనం.. మామూళ్ళ మత్తులో మైనింగ్ శాఖ అధికారులు..??




## నేడే బిఆర్ఎస్ పార్టీ చలో వరంగల్

**బారి ఎత్తున తరలి వెళ్లేందుకు సిద్ధమైన నాయకులు, కార్యక ర్తలు**

**ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుం చి 50 బస్సులు,4వందల కార్లు**

**బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు,మాజీ మంత్రిజోగురామన్న**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 26, (ప్రజా జ్యోతి) మోసపూరిత హామీలతో అధి కా రంలోకి వచ్చిన కాంగ్రెస్, బి జెపిలను ప్రజలు తీవ్రంగా వ్య తిరేకిస్తున్నారనీ, రాష్ట్రాన్ని సా ధించి పెట్టిన పార్టీ రజతోత్సవ సభ ను కనీవినీ ఎరుగని రీతి లో నిర్వహిస్తున్న బిఆర్ ఎస్ ర జతోత్సవ సభలో పెద్ద సంఖ్య లో హాజరై జయప్రదం చేయాల ని మాజీమంత్రి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామ న్న పిలుపునిచ్చారు. స్థానిక గా యత్రి గార్డెన్స్ లో శనివారం పార్టీ ముఖ్య నేతలతో సమా వేశమయ్యారు. ఆదివారం స భ జరగనున్న నేపథ్యంలో శ్రే ణులను తరలించే ఏర్పాట్లు, వారికి ఎలాంటి ఇబ్బంది కల గకుండా తీసుకోవాల్సిన చ ర్యలపై దిశ నిర్దేశం చేశారు. ఈ మేరకు మాజీమంత్రి జోగు రా మన్న మాట్లాడుతూ... ఉద్య మ పార్టీగా ప్రస్థానం ప్రారంభిం చి తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించడమే కా కుండా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా నిలిపిన ఘన త బిఆర్ ఎస్ కె దక్కుతుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అ న్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిచిందని, ప్రస్థుత కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్త యిన సందర్భంగా నిర్వహిస్తు న్న సభను చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా జరుపుతు న్నామని పేర్కొన్నారు. సభకు శ్రేణులు సకాలంలో చేరుకోవా లని, వారికి ఎటువంటి ఇబ్బం ది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ము న్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేంద ర్, పట్టణ అధ్యక్షులు అలల్ అజయ్, యాసం నర్సింగరా వు, మారిశెట్టి గోవర్ధన్, లింగా రెడ్డి, పండ్ల శీను, దమ్మపాల్, కొండ గణేష్, బట్ట సతీష్, ఆశ న్న, తదితరులు పాల్గొన్నారు.